www.prajasakti.com
ప్రజాశక్తి
శుక్రవారం 19 జనవరి 2024

విద్యుత్ చౌర్యానికి పాల్పడితే చర్యలు : ఎస్ఇ

ప్రజాశక్తి-పీలేరు

విద్యుత్ చౌర్యానికి పాల్పడితే చట్టపరమైన చర్యలు తప్పవని పీలేరు ఎపిఎస్‌పిడిసిఎల్ ఇఇ కె.మునిచందర్ పేర్కొన్నారు. గురువారం ఆయన స్థానిక విలేకర్ల సమావేశంలో మాట్లాడుతూ పీలేరు సబ్‌డివిజన్ పరిధిలోని విద్యుత్ సబ్ స్టేషన్లలో ఎవరు ఎలాంటి విద్యుత్ చౌర్యానికి పాల్పడవద్దని సూచించారు. తమ ఆదేశాలను అతిక్రమించి ఎవరు ఎలాంటి చట్ట వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడినా చర్యలు తప్పవని హెచ్చరించారు. తలపుల సబ్ స్టేషన్ పరిధిలో లైన్‌మెన్ నిర్లక్ష్యంతో ఇద్దరు సిబ్బంది విద్యుద్ఘాతానికి గురి కావడం బాధాకరమన్నారు. పీలేరు, కలికిరి, వాల్మీకిపురం, కలకడ, కెవి పల్లె, గుర్రంకొండ, యర్రావారిపాళెం, చిన్నగొట్టిగల్లు మండలాల్లో మొత్తం 50 సబ్ స్టేషన్లు ఉన్నాయన్నారు. అన్ని సబ్ స్టేషన్లను తనిఖీ చేయడం జరుగుతుందన్నారు. నిబంధనలకు విరుద్ధంగా అసాంఘిక కార్యక్రమాలకు పాల్పడితే చర్యలు తప్పవని హెచ్చరించారు. కార్యక్రమంలో ఎడి సుధాకర్, పాల్గొన్నారు.

నోటీసులకు అంగన్వాడీల సమాధానం

- కొనసాగుతున్న రిలే నిరాహార దీక్షలు
- 38వ రోజు కొనసాగిన అంగన్వాడీల సమ్మె
- పార్టీలు, ప్రజల నుంచి పెరుగుతున్న మద్దతు

ప్రజాశక్తి-రాయచోటి టౌన్

అంగన్వాడీల సమ్మె గురువారం నాటికి 38వ రోజుకు చేరుకుంది. భారీ ర్యాలీ చేస్తూ నిరసన తెలియజేశారు. ఈ సందర్భంగా అంగన్వాడీ యూనియన్ జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ డి.భాగ్యలక్ష్మి మాట్లాడుతూ 38వ రోజు ఆర్‌డిఒ కార్యాలయం నుండి సిడిపిఒ కార్యాలయం వరకూ ర్యాలీగా వెళ్లి ధర్నా నిర్వహించామని పేర్కొన్నారు. అంగన్వాడీలకు ప్రభుత్వం చేస్తున్న మోసపూరితమైన చర్యలకు వ్యతిరేకంగా జరుగుతున్న సమ్మె ఉధృతం అవుతోందన్నారు. తెలంగాణ కన్నా అధిక వేతనాలిస్తామని అక్క చెల్లెమ్మలు అంటూ మోసం చేసి ఓట్లు వేయించుకుని ఉద్యోగాల తొలగిస్తామంటూ అంగన్వాడీలను అనాథల్లా అడుక్కునే వారిగా చేయడం వైసిపి ప్రభుత్వం ఘనతేనన్నారు. రిటైర్మెంట్ బెనిఫిట్ పెండింగ్ జీతాలు బిల్లులు ఇవ్వలేదని అంగన్వాడీలు ప్రజలకు చెప్పగా కరెంట్ ఛార్జీలు ఆర్‌టిసి ఛార్జీలు, ఇంటి పన్ను, ఆస్తిపన్ను చెత్తపన్ను, గ్యాస్, పెట్రోల్, డీజిల్ ధరలు అమాంతంగా 300 రెట్లు పెంచారని పేర్కొన్నారు. అంగన్వాడీల జీతం కదలలేదని అన్ని రకాల సమస్యలను మేము మీతో కలసి వస్తామని ప్రజలు ఆర్థికంగా సహకరించి చెప్పడం విశేషమని తర్వాత ప్రభుత్వం దిగి వచ్చి సమ్మె డిమాండ్లు నెరవేర్చకపోతే మరింత తీవ్రంగా చేస్తామని హెచ్చరించారు. ముందు తాళాలు పగలగొట్టి వాలంటీర్లకు, సచివాలయాల ఉద్యోగులకు అప్పచెప్పడం, డెడ్‌లైన్ విధించడం, ఎస్మా ప్రయోగించడం, షోకాజ్ నోటీసులు ఇచ్చి బెదిరించడం ఇంకా ఒక అడుగు ముందుకేసి వైసిపి నాయకుల భార్యలు, అనుచరులతో బుజ్జగించే పంతగాని వంటి సంఘటనలు మానుకుని వేతనాలు పెంచేదానిపై దృష్టి పెట్టాలని హెచ్చరించారు. వేతనం పెంచే దాకా ప్రాణత్యాగానికైనా సిద్ధమని పేర్కొన్నారు. కార్యక్రమంలో సిద్దమ్మ, బంగారుపాప, భాజాబీ, విజయమ్మ, నాగమణి, సబీనా, ప్రవీణ, అరుణ, పద్మజ, అమ్ములు, చంద్రకళ, శంకరమ్మ, సుమలత, భూదేవి పాల్గొన్నారు. **మదనపల్లి** :స్థానిక మిషన్ కౌంపౌండ్ నుండి ర్యాలీగా వెళ్లి 38వ రోజు అంగన్వాడీ కార్యకర్తలు సిడిపిఒకు సమ్మె నోటీసులకు బదులు సమాధానం ఇచ్చి నిరసన కార్యక్రమం చేశారు. ఈ సందర్భంగా నాయకులు మధురవాణి, రాజేశ్వరి మాట్లాడుతూ 38 రోజులుగా అంగన్వాడీల సమస్యలు పరిష్కరించాలని తమ న్యాయమైన డిమాండ్ల సాధన కోసం నిరవధిక సమ్మెను నిర్వహిస్తున్నామన్నారు. కార్యక్రమంలో అంగన్వాడీ కార్యకర్తలుగౌరీ, కరుణ, స్వరూపా,భూదేవీశ్వరి,అమ్మాజీ, విజయ, అఖిలన్నిసా, భాగ్యా, గీతా సుజాని, శ్రీవాణి, ఈశ్వరి, అంగన్వాడీ కార్యకర్తలు పాల్గొన్నారు. **లక్కిరెడ్డిపల్లె** : అంగన్వాడీలను విధుల్లో చేరాలని లేనిపక్షంలో కఠిన చర్యలు తీసుకుంటామని సిడిపిఒ ఇచ్చిన నోటీసులకు అంగన్వాడీలు బెదిరిపోరని ప్రాజెక్టు అధ్యక్షులు సుకుమారి అధ్యక్షతన లక్కిరెడ్డిపల్లె మహిళా శిశు సంక్షేమ ప్రాజెక్టు కార్యాలయం వద్ద 38వ రోజు సమ్మె కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా ప్రాజెక్ట్ అధ్యక్షులు సుకుమారి మాట్లాడుతూ హామీలన్నీ ప్రభుత్వం నెరవేర్చినంత వెంటనే విధుల్లో చేరాలని ప్రభుత్వం బెదిరింపు ధోరణకు పాల్పడుతుందని ప్రధానమైన డిమాండ్ వేతనా పెంపు నెరవేర్చకున్న విధుల్లో చేరముడదం ప్రభుత్వ చేతకాని తనమని వేతనాలు పెంచే వరకు అంగన్వాడీల సమ్మె కొనసాగిస్తామని పేర్కొన్నారు. సిడిపిఒకు ఇచ్చిన నోటీసులకు సంజాయిషీ ఇవ్వడానికి అంగన్వాడీలు ర్యాలీగా ప్రాజెక్ట్ కార్యాలయం వద్దకు వెళ్లి మూకుమ్మడిగా వెళ్లారు. కార్యక్రమంలో ప్రాజెక్ట్ కార్యదర్శి ఓబులమ్మ, సెక్టార్ లీడర్లు, లక్కిరెడ్డిపల్లి, రామాపురం, గాలివీడు మండలాలకు చెందిన అంగన్వాడీ కార్యకర్తలు పాల్గొన్నారు.

రాయచోటి : సిడిపిఒ కార్యాలయం ఎదుట నిరసన తెలుపుతున్న అంగన్వాడీలు

మదనపల్లి : సమాధాన పత్రాలతో నిరసన తెలుపుతున్న అంగన్వాడీలు

లక్కిరెడ్డిపల్లె : ర్యాలీ నిర్వహిస్తున్న అంగన్వాడీలు

టిడిపిలో లుకలుకలు!

- జిల్లా వ్యాప్తంగా గ్రూపుల పోరు
- ఎవరికి వారుగా ప్రచార హోరు
- నేడు కమలాపురంలో 'చంద్రబాబు' పర్యటన

టిడిపిలో లుకలుకలు పతాకస్థాయికి చేరుకున్నాయి. జిల్లాలోని కడప ఎంపీ స్థానం మినహా మిగిలిన ఏడు అసెంబ్లీ నియోజక వర్గాల్లో గ్రూపుల పోరు నడుస్తోంది. ఒక్కో అసెంబ్లీ నియోజకవర్గంలోని టిడిపి నాయకులు మూడు, నాలుగు గ్రూపులుగా చొప్పన విడిపోయి ఎవరికి వారే యమునా తీరు అన్న సామెత చందంగా మునిగిపోయే నావలా మార్చేశారు. టిడిపి నాయకత్వ విభజన అధికార వైసిపికి కలిసి రావడం 15 ఏళ్లుగా పరిపాటిగా మారడం తెలిసిందే. ఇటువంటి పరిస్థితులు జిల్లా కేడర్‌ను గందరగోళంలోకి నెట్టింది. కీ.శే మాజీమంత్రి బిజీవేముల వీరారెడ్డి మరణానంతరం కడప జిల్లాలో టిడిపికి సమర్థమైన నాయకత్వం కొరవడింది. ఫలితంగా టిడిపి బలం క్రమేణా గల్లంతైనడం సబబుగా ఉంటోందని చెప్ప వచ్చు. ఇటువంటి క్లిష్ట పరిస్థితుల్లో జిల్లాలోని కమలాపురంలో రా..కదలిరా పేరుతో టిడిపి అద్యక్షులు చంద్రబాబు శుక్రవారం పర్యటన నేపథ్యంలో కథనం..

ప్రజాశక్తి - కడప ప్రతినిధి

కడప టిడిపిలో అసమ్మతి తారాస్థాయికి చేరింది. 2024 సార్వత్రిక ఎన్నికల నేపథ్యంలో టిడిపి అధిష్టానం చోద్యం చూస్తుండడం కేడర్‌లో గందరగోళం నెలకొంది. టిడిపి కడప నియోజకవర్గ ఇన్‌ఛార్జి నియామకం, టికెట్ కేటాయింపుల వ్యవహారంలో ఆర్.మాధవిరెడ్డి వర్సెస్ లక్ష్మీరెడ్డి, అమీర్‌బాబు మధ్య ట్రయాంగిల్ ఫైట్ నడుస్తోంది. ఇటువంటి పరిస్థితుల నేపథ్యంలో టిడిపి అధ్యక్షులు చంద్రబాబు అసెంబ్లీ మాజీ ఇన్‌ఛార్జి అమీర్‌బాబును పిలిపించుకుని మాట్లాడినప్పటికీ ఫలితంగా లేకుండాపోవడం గమనార్హం. మైనార్టీ నియోజకవర్గంలో ముస్లిమేతరులకు టికెట్ కేటాయిస్తే రాష్ట్ర వ్యాప్తంగా ముస్లిముల్లో తీవ్ర వ్యతిరేకత ఏర్పడే అవకాశం ఉంది. పైగా ముఖ్యమంత్రి వైఎస్ జగన్ కోటలో ఇలా చేయడం విస్తృతంగా ప్రచారం అయ్యే అవకాశాలు తీసిపారేయలేని అంశంగా మారుతుందని చెప్పవచ్చు. టికెట్ కేటాయింపు విషయంతో ముగ్గురు నాయకులతో చర్చించి స్పష్టత ఇవ్వాల్సిన అవసరం ఉంది. ఇప్పటి వరకు కడప టికెట్ తమకే వస్తుందనే ధీమాతో ఎవరికి వారుగా ప్రచారం చేసు కుంటుండడం చర్చనీయాంశంగా మారింది. కమలాపురం అసెంబ్లీ పరిధిలోని ఇన్‌ఛార్జికి తలనొ ప్పులు తప్పడం లేదు. ఒకవైపు ప్రముఖ వైద్యులు కృష్ణకిషోర్‌రెడ్డి, మరోవైపు పుర ప్రము ఖులు సాయినాథ్‌శర్మతోపాటు మధ్యలో నేను సైతం అంటూ మాజీ ఎమ్మెల్యే వీరశివారెడ్డి కాచుకుని కూర్చుని కొనసాగుతుండడం ఆసక్తికరంగా మారింది. మైదుకూరు టికెట్ రేసులో ఇన్‌ఛార్జి పుట్టాకుతోడు మాజీ మంత్రి డిఎల్ రవీంద్రారెడ్డి పేరు వినిపిస్తుండడం ఆందోళన కలిగిస్తోంది. ఫలితంగా కేడర్‌లో గందరగోళం కొనసాగుతోంది. ఉదాహరణకు ఒక్క బి.మఠం మండలంలో గత అసెంబ్లీ ఎన్నికల్లో అధికార వైసిపికి సుమారు ఐదు వేల మెజార్టీ లభించిన సంగతి తెలిసిందే. ఇటువంటి చోట ప్రతిపక్ష టిడిపికి నాయకత్వ సమస్య కొరవడింది. ఫలితంగా అక్కడ మెజార్టీ సాధించడం ప్రశ్నార్థకంగా మారింది. ప్రొద్దుటూరులో క్వాండ్రాగుల్ ఫైట్ రసవత్తంగా నడుస్తోంది. అసెంబ్లీ నియోజకవర్గ ఇన్‌చార్జి ప్రవీణ్, సీనియర్ నాయకుడు వరదరాజులరెడ్డి, జిల్లా అధ్యక్షులు లింగారెడ్డి, సిఎం సురేష్‌నాయుడు మధ్య హోరాహోరీ టికెట్ పోరు నడుస్తోంది. 2024 సార్వత్రిక ఎన్నికల ముగింట అధికార పార్టీకి చెందిన ఎమ్మెల్యేతో పోటాపోటీగా రాజకీయం చేయడం సమస్యగా మారింది. ముగ్గురి మధ్య సయోధ్య నెలకొల్పితే రాజకీయంగా పోటాపోటా రాజకీయం నడిచే అవకాశం ఉంది. జమ్మలమడుగులో ఇన్‌ఛార్జి భూపేష్‌రెడ్డి పాదయాత్ర హల్‌చల్ చేస్తో ంది. టికెట్ కేటాయింపు విషయంలో స్పష్టత కొరవడింది. తన చిన్నాన్న మాజీమంత్రి ఆదినారాయణరెడ్డి సీన్‌లోకి వస్తే పరిస్థితిమిటనే అభద్రత మధ్య రాజకీయం నడుస్తోంది. బిజెపి తరపున పోటీ చేస్తే తమ భవిష్యత్ ఏమిటనే ఆలోచనలో ఉన్నట్లు తెలుస్తోంది. పులివెందులలో బి.టెక్ రవిని ఇన్‌చార్జిగా ప్రకటిం చడం వరకు బాగుంది. కానీ నియో జకవర్గంలోని గ్రూపుల సంగతిని విస్మరించారు. గతంలో వైసిపికి గట్టి ప్రత్యర్థిగా ముద్రపడిన ఎస్.వి సతీష్‌రెడ్డిని విస్మరిం చడం బలహీ నతగా మారనుంది. ఎమ్మెల్సీ రాంగోపాల్‌రెడ్డి మినహా దిక్కు లేని పరిస్థితి నెలకొంది. బద్వేల్‌లో కీ.శే బిజీవేముల వీరారెడ్డి మనవడు రితేష్‌రెడ్డి పాద యాత్ర చర్చనీయాంశంగా మారింది. ఎస్‌సి రిజర్వ్‌డ్ నియోజకవర్గం కావడంతో ఆయన పోటీ చేయడానికి అవకాశం లేదు. బద్వేల్ నియోజక వర్గంలో మూడు, నాలుగు గ్రూపుల పోరు కొనసాగుతోంది. ఇందులోనూ ఈయ నకు బద్వేల్, పోరుమామిళ్ల, కలసపాడు మండలాల్లో పట్టు లేకపోవడం తెలిసిందే. ఇటువంటి పరిస్థితుల నేపథ్యంలో టిడిపి టికెట్ ఇరిగేషన్ ఉద్యోగి రోశయ్య పేరును ప్రచారంలో పెట్టడం వరకు బాగానే ఉంది. కానీ మూడు, నాలుగు గ్రూపుల మధ్య సయోధ్య నెలకొల్పాల్సిన అవసరం ఉం ది. ముఖ్యమంత్రి వైఎస్ జగన్ జిల్లాలో ప్రతిపక్ష టిడిపి అధ్యక్షులు చంద్ర బాబు ఏమేరకు దిశానిర్దేశం చేయనున్నారనే అంశంపై ఫలితాలు ఆధార పడి ఉంటాయని చెప్పవచ్చు. ఏదేమైనా ప్రతిపక్ష టిడిపి కేడర్‌లో ఆత్మ స్థైర్యం నెలకొల్పడానికి గట్టిగా కాయకల్ప చికిత్స చేయాల్సిన అవసరం ఉరుముతోంది.

పేదల సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం : జెసి

ప్రజాశక్తి-రాయచోటి

పేదల సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయమని జాయింట్ కలెక్టర్ ఫర్మాన్ అహ్మద్‌ఖాన్ పేర్కొన్నారు. తాడేపల్లి క్యాంపు కార్యాలయం నుంచి గురువారం వీడియో కాన్ఫరెన్స్ ద్వారా పేద అక్కచెల్లెమ్మలకు అండగా నిలుస్తూ వారి సొంత ఇంటి కలను నిజం చేస్తూ నవరత్నాలు - పేదలందరికీ ఇళ్లు లబ్ధిదారులకు వడ్డీ రీయింబర్స్‌మెంట్ అందించే కార్యక్రమంలో ముఖ్యమంత్రి వైఎస్.జగన్ మోహన్‌రెడ్డి పాల్గొన్నారు. కలెక్టరేట్‌లోని వీడియో కాన్ఫరెన్స్ హాల్ నుంచి జెసి ఫర్మాన్ అహ్మద్‌ఖాన్, హౌసింగ్ పీడీ శివయ్య, డిఆర్‌డిఎ పీడీ సత్యనారాయణ, హౌసింగ్ అధికారులు, లబ్ధిదారులు తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఫర్మాన్ అహ్మద్‌ఖాన్ మాట్లాడుతూ నవరత్నాలు-పేదలందరికీ ఇళ్లు కింద జిల్లాలో 23433 మందికి రూ.2,53,53,229 వడ్డీ రీయింబర్స్మెంట్ అందించడం జరిగిందన్నారు. పేదల సంక్షేమానికి ప్రభుత్వం వివిధ సంక్షేమ పథకాలు అమలు చేస్తుందని అర్హులందరూ ప్రభుత్వ పథకాలు సద్వినియోగం చేసుకొని లబ్ధి పొందాలన్నారు. జిల్లాలో ఇల్లు మంజూరు అయిన ప్రతి ఒక్కరు త్వరితగతిన ఇంటి నిర్మాణాలు పూర్తి చేసుకోవాలన్నారు. ఇంకా ఎవరైనా అర్హులు ఉన్నట్లయితే రూ.35 వేలు రుణం తీసుకుని ఇళ్ల నిర్మాణాలు వేగవంతంగా పూర్తి చేసుకోవాలని పేర్కొన్నారు. ప్రభుత్వం అందించిన వడ్డీ రీయింబర్స్మెంట్ ను లబ్ధిదారులంతా సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఈ సందర్భంగా జాయింట్ కలెక్టర్ ఫర్మన్ అహ్మద్ ఖాన్, హౌసింగ్ పీడీ శివయ్య, డిఆర్‌డిఎ పీడీ సత్యనారాయణ, చేతుల మీదుగా 23,433 మంది లబ్ధిదారులకు రూ.2,53,53,229 రూపాయల మెగా చెక్కును లబ్ధిదారులకు అందజేశారు.

లబ్ధిదారులకు చెక్కును అందజేస్తున్న జెసి ఫర్మాన్ అహ్మద్‌ఖాన్

రీ సర్వేను వేగవంతం చేయాలి : జెసి

ప్రజాశక్తి-రాయచోటి

జిల్లాలో జరుగుతున్న మూడో విడత రీసర్వే కార్యక్రమాన్ని వేగవంతం చేయాలని జాయింట్ కలెక్టర్ ఫర్మాన్‌అహ్మద్‌ఖాన్ అధికారులకు సూచించారు. గురువారం విజయవాడ సిఎస్ క్యాంపు కార్యాలయం నుంచి మూడవ దశ రీసర్వే, స్త్రీశిశు సంక్షేమం, అంగన్వాడీల పనితీరు, జగనన్న ఆరోగ్య సురక్ష, ఆరోగ్యశ్రీ, తదితర అంశాలపై అన్ని జిల్లాల కలెక్టర్ లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి డాక్టర్ కెఎస్.జవహర్ రెడ్డి సమీక్ష సమావేశం నిర్వహించారు. కలెక్టరేట్ లోని మినీ వీడియో కాన్ఫరెన్స్ హాల్‌లో జాయింట్ కలెక్టర్ ఫర్మన్ అహ్మద్ ఖాన్, ల్యాండ్ అండ్ సర్వే ఎడిజయరాజ్, వివిధ శాఖల జిల్లా అధికారులు విసికి హాజరయ్యారు. ఈ సందర్భంగా జెసి మాట్లాడుతూ జిల్లాలో జరుగుతున్న మూడవ విడత రీ సర్వే కార్యక్రమాన్ని త్వరితగతిన పూర్తి చేయాలని సంబంధిత అధికారులకు సూచించారు. రీ సర్వే చేపట్టిన గ్రామాల్లో స్టోన్ ప్లాంటేషన్ ప్రక్రియ వేగ వంతంగా పూర్తి చేయాలన్నారు. సర్వే ప్రక్రియకు సంబంధించి అన్ని పనులు ప్రభుత్వం నిర్దేశించిన గడువులోగా పూర్తి చేయాలని ఆదేశించారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రతి సచివాలయ పరిధిలో ప్రజల ఆరోగ్యం కొరకు జగనన్న ఆరోగ్య సురక్ష హెల్త్ క్యాంపులు ద్వారా ప్రజలకు ఉచితంగా వివిధ రకాల వైద్య పరీక్షలు చేయించి మందులు అందజేయడం జరుగుతుందని ప్రజలు ఈ కార్యక్ర మాన్ని సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. ప్రజల ఆరోగ్యానికి భరోసా కల్పిస్తూ వైఎస్ఆర్ నూతన ఆరోగ్యశ్రీ కార్డులపై ప్రజలకు అవగాహన కల్పించాలన్నారు. వైద్య సిబ్బంది ఇంటింటికి వెళ్లి ఆరోగ్యశ్రీపై మరింత అవగాహన కల్పిస్తూ కొత్త ఫీచర్లతో స్మార్ట్ ఆరోగ్యశ్రీ కార్డుల పంపిణీని పూర్తి చేయాలన్నారు. అంగన్వాడీ కేంద్రాల ద్వారా చిన్నారులకు సకాలంలో పౌష్టికాహారాన్ని అందజేస్తూ అంగన్వాడీ సిబ్బంది సక్రమంగా విధులు నిర్వహించాలన్నారు.

రక్తదానంతో ప్రాణదానం

ప్రజాశక్తి-రాయచోటి

ప్రతి ఒక్కరూ రక్తదానం చేసి ప్రాణాలను కాపాడదామని టిడిపి నియోజకవర్గ నాయకులు టిటిడి మాజీ పాలక మండలి సభ్యులు సుగవాసి ప్రసాద్‌బాబు పేర్కొన్నారు. గురువారం గాలివీడు రోడ్డులోని టిడిపి పార్టీ కార్యాలయంలో స్వర్గీయ నందమూరి తారక రామారావు వర్ధంతి, ప్రసాద్ బాబు జన్మదిన సందర్భంగా రక్తదాన శిబిరం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ప్రసాద్ బాబు మాట్లాడుతూ రక్తదానం ప్రాణదానంతో సమానమని ఆరోగ్యవంతులైన ప్రతి ఒక్కరూ రక్తదానం చేసి ప్రాణపాయ స్థితిలో ఉన్న వారికి ప్రాణాలను కాపాడాలని కోరారు. అనంతరం కార్యకర్తలకు అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేశారు. రక్తదాన శిబిరంలో రెండు వందల మందికి పైగా రక్తదానం దానం చేయడం అభినందనీయమన్నారు. కార్యక్రమంలో టిడిపి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు. తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు మాజీ ఎమ్మెల్యే గడికోట ద్వారకనాథ్‌రెడ్డి ప్రసాద్ బాబును కలసి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.

విజేత జట్టుకు ట్రోఫీని అందిస్తున్న సిఐ సుధాకర్‌రెడ్డి

క్రీడల్లో గెలుపోటములు సహజం : సిఐ

ప్రజాశక్తి -రాయచోటి టౌన్

సంక్రాంతి పురస్కరించుకొని రాయచోటి రూరల్ పరిధిలోని చెన్నముక్కపల్లె గ్రామ పరిధిలో ఎపిఐఐసి డైరెక్టర్ శ్రీనివాసులురెడ్డి ఆధ్వర్యంలో ఐదు రోజులుగా నిర్వహించిన క్రికెట్ పోటీలు గురువారంతో ముగిసాయి. ముఖ్యఅతిథిగా రాయచోటి అర్బన్ సిఐ సుధాకర్‌రెడ్డి హాజర య్యారు. ఫైనల్ మ్యాచ్‌ను తిలకించి విజేతలకు బహుమతి ప్రదానం చేశారు. గ్రామీణ విద్యార్థులు యువతను ఉత్సాహ పరిచేందుకు ఈ పోటీలు నిర్వ హించినట్లు తెలిపారు. విజేతగా నిలిచిన కొల్లిమిట్ట జట్టుకు రూ.30 వేలు, రన్నర్స్‌గా నిలిచిన చెన్నముక్కపల్లె జట్టుకు రూ. 20 వేలు నగదు ప్రోత్సాహం అందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రతి ఒక్క విద్యార్థి బాగా చదువుకొని భవిష్యత్తులో అత్యున్నత స్థాయికి ఎదగాలని ఆకాంక్షించారు. క్రీడలతో ఉజ్వల భవిష్యత్తు ఉంటుందని చెప్పారు. దేహదారుఢ్యంతో పాటు మానసిక ఉల్లాసానికి క్రీడలు ఎంతో ఉపయోగపడ తాయని అన్నారు. కష్టపడి తాము అనుకున్న రంగాల్లో రాణించి తల్లిదండ్రులు, ఉపాధ్యా యులు, సొంత ప్రాంతానికి మంచి పేరు తీసుకురావాలని సూచించారు. కార్యక్రమంలో జడ్‌పిటిసి వెంకటేశ్వర్లురెడ్డి, ఎంపిటిసి రామచంద్రా రెడ్డి, గ్రామ సర్పంచ్ మమత, మోడల్ స్కూల్ పేరెంట్ కమిటీ చైర్మన్ హరినాథ్ రెడ్డి, చెన్నముక్కపల్లె జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల పేరెంట్స్ కమిటీ చైర్మన్ సురేష్ రెడ్డి, అప్ప పాల్గొన్నారు.

రింగ్ రోడ్డు కోసం కృషి చేస్తా : నిస్సార్

ప్రజాశక్తి-మదనపల్లి

మదనపల్లి నియోజకవర్గంలోని ప్రజలు నన్ను ఆశీర్వదించి వచ్చే ఎన్నికల్లో ఎమ్మెల్యేగా గెలిపిస్తే మొదటగా ఔటర్ రింగ్ రోడ్డు ఏర్పాటు చేసి పట్టణంలో ట్రాఫిక్ సమస్య నివారిస్తానని మదనపల్లి నియోజ కవర్గ వైసిపి సమన్వయ కర్త నిస్సార్‌అహమ్మద్ అన్నారు. గురువారం ఉదయం ఆయన స్థానిక సోసైటీ కాలానీలోని వైసిపి కార్యాలయంలో మీడియా సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కార్పొరేట్ తరహాలో పార్టీ ఆఫీసు ఏర్పాటు చేసి సామాన్యులకు సైతం సేవలు అందించేలా చర్యలు తీసుకుంటామని అన్నారు. ముఖ్యంగా నియోజక వర్గంలోని మదనపల్లి, నిమ్మనపల్లి, రామసముద్రం మండలంలలో అన్ని సమస్యలు పరిష్కరిస్తామని చెప్పారు. పట్టణ, గ్రామీణ ప్రాంతాల్లో రోడ్లు, డ్రెయినేజీ కాలువలు, వీధిలైట్లు, తాగునీటి సమస్యల పరిష్కారానికి అధిక ప్రాధాన్యత ఇస్తామని తెలిపారు. జిల్లాలో మండలాన్ని నెంబర్ వన్‌గా అభివృద్ధి చేయడమే లక్ష్యమన్నారు.

చంద్రబాబు సమక్షంలో టిడిపిలో చేరిన రూపానందరెడ్డి

టిడిపిలో చేరిన ముక్కా రూపానందరెడ్డి

ప్రజాశక్తి-రైల్వేకోడూరు

ముక్కా రూపనందరెడ్డి ఫౌండేషన్ వ్యవస్థాపకులు ప్రముఖ పారిశ్రామికవేత్త ముక్కా రూపానందరెడ్డి కుటుంబ సభ్యులు, అభిమానులతో కలిసి గురువారం అమరావతిలోని టిడిపి కార్యాలయంలో టిడిపి జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడు సమక్షంలో టిడిపి కండువా కప్పుకున్నారు. ముక్కా రూపానందరెడ్డి, ఆయన సతీమణి వరలక్ష్మి, కుమారులు ముక్కా సాయి విశాల్‌రెడ్డి, సాయి వికాస్‌రెడ్డి, అభిమానులు అనుచరులు దాదాపు నాలుగు వందల వాహనాలలో అమరావతికి బయలుదేరి వెళ్లారు. మధ్యాహ్నం చంద్రబాబునాయుడు, రాష్ట్ర అధ్యక్షులు అచ్చెన్నాయుడు సమక్షంలో టిడిపిలో చేరారు. కార్యక్రమంలో టిడిపి నియోజకవర్గ ఇన్‌ఛార్జి కస్తూరి విశ్వనాథనాయుడు, మాజీ ఎమ్మెల్సీ బత్యాల చెంగల్రాయుడు, పట్టభద్రుల ఎమ్మెల్సీ భూమిరెడ్డి రాంభూపాల్‌రెడ్డి, ప్రముఖ పారిశ్రామికవేత్త మాచినేని విశ్వేశ్వర నాయుడు, టిడిపి సంస్కృతిక విభాగం రాష్ట్ర అధ్యక్షులు పంతగాని నరసింహప్రసాద్, నాయకులు కట్టా గుండయ్య నాయుడు, తిమ్మిశెట్టి మణి, కట్టా ఉమ, అజయ్‌బాబు, జయప్రకాష్, సర్పంచ్ శ్రీధర్, రమేష్, వేణుగోపాల్‌రెడ్డి పాల్గొన్నారు.

ఉర్దూ ఉపాధ్యాయుల ఖాళీలను భర్తీ చేయాలి

ప్రజాశక్తి-రాయచోటి టౌన్

త్వరలో నిర్వహించనున్న డిఎస్‌సిలో ఉర్దూ మీడియం ఎస్‌టిజి, స్కూల్ అసిస్టెంట్ ఉపాధ్యాయ ఖాళీలన్నింటిని భర్తీ చేయాలని రాష్ట్ర ఉర్దూ టీచర్స్ అసోసియేషన్, ఆంధ్రప్రదేశ్ (రూట ఎపి) రాష్ట్ర అదనపు ప్రధాన కార్యదర్శి ముహమ్మద్‌ఆయూబ్ డిమాండ్ చేశారు. గురువారం సంఘ కార్యాలయంలో ముఖ్య నాయకులతో సమావేశమయ్యారు.ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ గత ఐదు సంవత్సరాలుగా సరిపడ ఉపాధ్యాయులు లేక ఉర్దూ మీడియం విద్యార్థులు ఎంతో నష్ట పోయారని, ఉపాధ్యాయులు లేకుంటే ఉర్దూ పాఠశాలలు మూత పడతాయని అన్నారు. రాబోయే డిఎస్‌సి లో ఖాళీలన్నింటిని భర్తీ చేయాలనీ రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరారు. వేల సంఖ్య లో అభ్యర్థులు ఉర్దూ మీడియం డిఇడి, బిఇడి పూర్తి చేసి డిఎస్‌సి కోసం ఎదురు చూస్తున్నారనీ, వెంటనే డిఎస్‌సి నోటిఫికేషన్ జారీ చేసి ఖాళీలన్నింటినీ భర్తీ చేయాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో రాష్ట్ర నాయ కులు మహమ్మద్‌అలీ, అసదుల్లా, జాఫరుద్దిన్, హుమాయుద్దీన్, జిల్లా ప్రధాన కార్యదర్శి సబాతుర్ రెహ్మాన్, జిల్లా శాఖ ఉపాధ్యక్షులు ముహిబుల్లా, నాయకులు అంజద్‌బాషా పాల్గొన్నారు.

మాట్లాడుతున్న మహమ్మద్ అయూబ్

గడప గడపకూ కార్యక్రమంలో ఎమెల్యే చింతల రామచంద్రారెడ్డి

సిఎం జగన్‌ను ఆదరించండి :'చింతల'

ప్రజాశక్తి-పీలేరు

ప్రజా సంక్షేమం, రాష్ట్ర అభివృద్ధి కోసం నిరంతరం పాటుపడుతున్న ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డిని ప్రజలు మరోమారు ఆదరించాలని ఎమ్మెల్యే చింతల రామచంద్రారెడ్డి తెలిపారు. గురువారం గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో భాగంగా పట్టణంలోని యల్లమంద క్రాస్, కావలిపల్లె, మారుతినగర్, సైనిక్ నగర్ లో విస్తృతంగా పర్యటించారు. ప్రభుత్వం అందించిన పథకాలు లబ్ధిదారులకు వాలంటీర్ల ద్వారా చదివి వినిపిస్తూ, వారి సమస్యలు అడిగి తెలుసుకున్నారు. స్థానికంగా ప్రజల నుంచి వచ్చిన సమస్యలు సంబంధిత అధికారులను మాట్లాడి తక్షణమే పరిష్కరించాలని ఆదేశించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ గత ఎన్నికల సందర్భంగా ఇచ్చిన హామీలో వందశాతం అమలు చేసిన ఘనత సిఎం జగన్‌కే దక్కుతుందని అన్నారు. కులమత వర్గ రాజకీయ భేదాలు లేకుండా ప్రతి కుటుంబం ఆర్థికంగా బలోపేతం చేయాలన్నదే లక్ష్యంగా సంక్షేమ పథకాలు అమలు చేసినట్లు తెలిపారు. ప్రతిపక్ష నేత చంద్రబాబు గతంలో 650 హామీలు ఇచ్చి అమలు చేయ కుండా ప్రజలను మోసం చేశారని గుర్తు చేశారు. ఎన్నికలు సమీపిస్తుండడంతో మరోసారి ప్రజలను మభ్యపెడుతూ ఉచిత హామీలు ఇస్తున్నారని ఆరోపించారు. క్యాక్రమంలో మాజీ ఎమ్మెల్యే జివి.శ్రీనాథరెడ్డి, సర్పంచ్ జీనత్‌షఫీ, స్టాంపుల నరసింహారెడ్డి, దండు జగన్మోహన్‌రెడ్డి, ఎన్.వి. చలపతి, మహితాఆనంద్, ఉదయ్‌కుమార్, సునీల్‌రెడ్డి, షాకీర్, కాలనీచిన్న, సురేంద్రరెడ్డి, మహేశ్వరరెడ్డి, మునీర్, నాగభూషణం పాల్గొన్నారు.

కాంగ్రెస్ పార్టీ కోసం పనిచేయాలి : పిసిసి

ప్రజాశక్తి - వేంపల్లె

కాంగ్రెస్ పార్టీ కోసం కార్యకర్తలు కష్టపడి పని చేయాలని పిసిసి మీడియా చైర్మన్ తులసిరెడ్డి కోరారు. గురువారం వేంపల్లె గ్రామంలోని 25 కుటుంబాలు నామా నాగరాజు ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీలో చేరాయి. వీరికి తులసిరెడ్డి, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు నజీర్ అహమ్మద్ పార్టీ కండువాలు వేసి ఆహ్వానించారు. ఈ సందర్భంగా తులసిరెడ్డి మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ త్యాగధనుల, దేశభక్తుల పార్టీ అన్నారు. అసలైన ప్రజాస్వామిక, లౌకికవాద పార్టీ అన్నారు. ఇలాంటి పార్టీలో చేరిన వారు గర్వపడాలని పేర్కొన్నారు. వైఎస్ షర్మిల కాంగ్రెస్ పార్టీలో చేరి పిసిసి పగ్గాలు చేపట్టడం హర్షణీయమన్నారు. రాష్ట్ర ఉపాధ్యక్షుడు నజీర్ అహమ్మద్ మాట్లాడుతూ కర్ణాటక, తెలంగాణలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన విధంగానే ఎపిలో రాబోవు ఎన్నికల్లో అధికారంలోకి వస్తుందని తెలిపారు.

రేపు ఇడుపులపాయకు షర్మిల రాక

ప్రజాశక్తి - వేంపల్లె

ఇడుపులపాయకు ఈనెల 20న మధ్యాహ్నం 3గంటలకు కాంగ్రెస్ నేత వైఎస్ షర్మిల రానున్నట్లు కాంగ్రెస్ నాయకులు తెలిపారు. ఈ నెల 21న విజయవాడలో పిసిసి అధ్యక్షురాలుగా బాధ్యతలు స్వీకరిస్తున్న నేపథ్యంలో వస్తున్నట్లు తెలిపారు. ఇడుపులపాయ వ్యవసాయ క్షేత్రంలో ఉన్న వైఎస్‌ఆర్ సమాధికి ఆమె నివాళులర్పించి, అనంతరం విజయవాడకు తరలి వెళ్లానున్నారు. కార్యక్రమాన్ని విజయవంతం చేసేందుకు ప్రతి కాంగ్రెస్ కార్యకర్త కృషి చేయాలని పిసిసి మీడియా చైర్మన్ తులసిరెడ్డి కోరారు.

అచ్చెన్నాయుడిని శాలువాతో సన్మానిస్తున్న జయచంద్రారెడ్డి

అచ్చెన్నాయుడిని కలిసిన జయచంద్రారెడ్డి

ప్రజాశక్తి-ములకలచెరువు

త్వరలో జరిగే సార్వత్రిక ఎన్నికల్లో తంబళ్లపల్లిలో తెలుగుదేశం పార్టీ జెండా ఎగురవేస్తామని నియోజకవర్గం నేత జయచంద్రరెడ్డి టిడిపి రాష్ట్ర అధ్యక్షుడు అచ్చంనాయుడుకు హామీ నిచ్చారు. గురువారం విజయవాడలో అచ్చెన్నాయుడిని కలిసి పుష్పగుచ్చం అందించి దుశ్శాలువాతో సన్మానించారు. తంబళ్లపల్లి నియోజకవర్గంలో వైసిపి అరాచకాలను అరికట్టేందుకు కృషి చేయాలని ఆదేశించారని తెలిపారు. ఈ నెల 24న పీలేరులో జరిగే చంద్రబాబు నాయుడు ఆధ్వర్యంలో జరిగే రా కదలిరా బహిరంగ సభను జయప్రదానికి కృషి చేయాలని చెప్పారని అన్నారు. అచ్చెన్నాడిని కలిసిన వారిలో గిరిధర్‌రెడ్డి ఉన్నారు.

అన్నదానం గొప్పది

ప్రజాశక్తి-రాజంపేట అర్బన్

రాజంపేట: యాచకులకు భోజనాన్ని అందిస్తున్న చిన్నారులు

ద్రోణాచార్య మార్షల్‌ఆర్ట్స్ అకాడమీ గ్రాండ్ మాస్టర్ బి.సునీల్ తల్లి బాలుపోగు వెంకట సుబ్బమ్మ జ్ఞాపకార్థం ఆమె ద్వితీయ వర్ధంతి సందర్భంగా మాస్టర్ సునీల్, కుటుంబ సభ్యులు గురువారం పట్టణ పరిధిలోని నిరాశ్రయుల కు భోజనం ప్యాకెట్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా సునీల్ మాట్లాడుతూ నిస్వార్థపరురాలు, నిరాడం బరురాలు, క్షమ, ఓర్పు కలిగిన సంపూర్ణ మహిళ అయిన తన తల్లి జ్ఞాపకార్థం ప్రతి ఏడాది అనాథలు, అభాగ్యులు, నిరాశ్రయు లకు తోచినంత సాయం చేయాలన్న సత్సంకల్పంతో ఈ కార్యక్రమం నిర్వహిం చడం జరుగుతోందని తెలిపారు. కార్యక్రమంలో బి.రవి, అనిల్, కీర్తి, శిఖర్, అక్షర తదితరులు పాల్గొన్నారు. **బి.కొత్తకోట :** పట్టణంలోని 108 పైలెట్ రాజు తన కూతరు గ్రీషిత జన్మదినాన్ని పురస్కరించుకొని గురువారం వాయల్పాడు పట్టణంలోని శ్రీ చౌడేశ్వరి దేవి వృద్ధాశ్రమంలో వృద్ధులకు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా 108 పైలెట్ రాజు మాట్లాడుతూ తన కుమార్తె జన్మదినాన్ని నిరాడంబరంగా జరుపుకొని, శ్రీచౌడేశ్వరిదేవి వృద్ధాశ్రమంలో వృద్ధులకు ఒకపూట భోజనం ఏర్పాటు చేసినట్లు తెలిపారు.

దళిత వ్యతిరేకి సిఎం జగన్

ప్రజాశక్తి-రైల్వేకోడూరు

మాట్లాడుతున్న శ్రీకాంత్

రాష్ట్ర ముఖ్యమంత్రి వై.ఎస్.జగన్ మోహన్‌రెడ్డి దళిత వ్యతిరేకి అని కాంగ్రెస్ పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి రాజబోయిన శ్రీకాంత్ అన్నారు. ఈ సంద ర్భంగా ఆయన మాట్లాడుతూ భారత రాజ్యాంగ నిర్మాత, భారతరత్న, డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ఆశయాలకు, ఆలోచనలకు వైసిపి తూట్లు పొడిచి, తుంగలో తొక్కిందే కాకుండా అంబేద్కర్ ఆశయాలకు, ఆలోచనలకు మేమే వారసులం అని చెప్పు కోవడం సిగ్గుచేటు అన్నారు. ఎస్‌సి, ఎస్‌టి సబ్‌ప్లాన్ ద్వారా దళితులకు అందవలసిన 27 పథకాలను రద్దుచేసి పేదవారి కడుపు కొట్టిందన్నారు. దళితు లకు ఇంత అన్యాయం జరుగుతున్నా పార్టీలోని దళిత ఎమ్మెల్యేలు, మంత్రు లకు చీమకుట్టినంతైనా లేదని విమర్శించారు. ఏ ముఖం పెట్టుకుని దళిత ఎమ్మెల్యేలు, దళిత మంత్రులు అంబేద్కర్ విగ్రహ ఆవిష్కరణను చేపడతారని ఘాటుగా విమర్శించారు. బస్సు యాత్ర తుస్సుమనడంతో ఇప్పుడు ఎన్నికల స్టంట్‌లో భాగంగా ఈనెల 19న విజయవాడలో అంబేద్కర్ విగ్రహావిష్కరణకు పూనుకుందని అన్నారు. మహానేత వైఎస్ఆర్ తనయ వైఎస్.షర్మిల పిసిసి అధ్యక్షులుగా అధిష్టానం నియమించడం శుభ పరిణామం అన్నారు. రానున్న ఎన్నికల్లో రాష్ట్రంలో కింగ్ మేకర్‌గా కాంగ్రెస్ పార్టీ అవతరిస్తుందన్నారు.

నేటి నుంచి కులగణనపై సర్వే

ప్రజాశక్తి-కలకడ

కుల గణనపై సర్వే ఈనెల శుక్రవారం నుంచి నిర్వహించడం జరుగుతుందని ఎంపిడిఒ పరమేశ్వరరెడ్డి తెలిపారు. మండలంలోని అన్ని సచివాలయాల పరిధిలో ఈనెల 19 నుంచి 28వ తేదీ వరకు కుల గణనపై సర్వే నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. ఈ సర్వేకి ప్రతి సచివాల యానికి ఒక ప్రత్యేక అధికారిని నియమిస్తున్నట్లు తెలిపారు. ఈ సర్వే లో ప్రత్యేక అధికారులుగా బాటవారిపల్లెకి ఇఒఅండ్ పిఆర్‌డి లతీఫ్‌ఖాన్, కలకడకు ఎపిఒ చెన్నకేశవులు, బాలయ్యగారిపల్లెకు ఎపిఎం రమేష్, గుడిబండకు ఎంఇఒ మునీంద్రనాయక్, కోనకు ఐసిడిఎస్ సూపర్వైజర్ శాంతి కుమారి, కదిరాయి చెరువుకు హౌసింగ్ ఎఇ రమణయ్య, నడంచర్లకు ఐసిడిఎస్ సూపర్వైజర్ యశోదరాణి, దిగువపాలెంకు తహశీల్దార్ ప్రదీప్, ముడియం వారిపల్లెకు ఆర్డబ్ల్యూఎస్ ఎఇ ఇర్రగన్న, ఎర్రకోట పల్లెకు ఇరిగేషన్, ఎఇ రూప్ సాగర్, కె.దొడ్డిపల్లెకు విఎఎస్ తేజ కళ్యాణ్, దేవనపల్లి సచివాల యానికి ట్రాన్స్‌కో ఎఇ వరప్రసాద్‌లు ప్రత్యేక అధికారులుగా వ్యవహరిస్తున్నట్లు తెలి పారు. కార్యక్రమానికి పంచాయతీ కార్యదర్శులు, వాలంటీర్లు సహకరించాలని కోరారు.

ఆలయ ప్రహరీ నిర్మాణానికి ఆర్థిక సాయం

ఖాజీపేట : మండలం పరిధిలోని పూసలు కొట్టాల గ్రామంలో రామాలయం ప్రహరీ నిర్మాణానికి గురువారం స్థానిక వైసిపి మండలం నాయకులు ఇరగంరెడ్డి నాగేశ్వర్‌రెడ్డి లక్ష రూపాయలు ఆర్థిక సాయం ప్రకటించారు. అయోధ్య ఆలయ రామమందిరం ప్రారంభోత్సవం సందర్భంగా ఈ మొత్తాన్ని గ్రామంలోని గుడికి అందజేయనున్నట్లు నాగేశ్వర్‌రెడ్డి చెప్పారు. ఈ సందర్భంగా గ్రామస్తులు పలు సమస్యలను ఆయన దృష్టికి తెచ్చారు. విద్యుత్ స్తంభాల ఏర్పాటు, డ్రయినేజీ సమస్యలను పరిష్కరించాలని కోరారు. ఇందుకు ఆయన సానుకూలంగా స్పందిస్తూ ఈ విషయాన్ని ఎమ్మెల్యే రఘురామిరెడ్డి దృష్టికి తీసుకెళ్లారు. ఎమ్మెల్యే ఆదేశాల మేరకు విద్యుత్ అధికారులు గ్రామానికి వెళ్లి పరిస్థితిని చూసి సమస్యను పరిష్కరిస్తామని నాయకులకు చెప్పారు. అనంతరం గ్రామంలో కొన్ని రోజులు క్రితం ఆత్మహత్య చేసుకున్న కొరివి సురేష్ కుటుంబసభ్యులకు రూ.20 వేలు ఆర్థికసాయం అందించారు. కార్యక్రమంలో మండలం పరిషత్ కో-ఆప్షన్ సభ్యులు మున్వర్ హుస్సేన్ పాల్గొన్నారు.

కులగణనకు ప్రత్యేకాధికారుల నియామకం

చాపాడు : మండల పరిధిలోని 15 గ్రామ సచివాలయాల పరిధిలో శుక్రవారం నుంచి నిర్వహించే కులగణన కార్యక్రమానికి మండలస్థాయి అధికారులను పర్యవేక్షణకు నియమించినట్లు ఎంపిడిఒ శ్రీధర్ నాయుడు తెలిపారు. పది రోజులపాటు గ్రామాల్లో కులగణన కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ సర్వే కోసం సచివాలయ సిబ్బంది, వాలంటీర్లకు ప్రత్యేక యాప్‌ను ప్రభుత్వం రూపొందించిందన్నారు. ప్రజలు వాలంటీర్లకు వివరాలు తెలిపిన తర్వాతే ఇకెవైసి వేయాలన్నారు. సిబ్బందికి ప్రజలు సహకరించాలని కోరారు.

నేడు మహిళా విస్తృత స్థాయి సమావేశం

కడప అర్బన్ : ఎపి జెఎసి అమరావతి మహిళా జిల్లా విస్తృత స్థాయి సమావేశం శుక్రవారం నిర్వహిస్తున్నట్లు ఎపి జెఎసి అమరావతి జిల్లా చైర్మన్ చంద్రశేఖర్, ప్రధాన కార్యదర్శి కె.కె.కుమార్ ఒక సంయుక్త ప్రకటనలో పేర్కొన్నారు. ఉదయం 10 గంటలకు కడప రెవిన్యూ భవన్‌లో ఎపిజె ఎసి అమరావతి రాష్ట్ర కమిటీ ఆధ్వర్యంలో జిల్లా మహిళా సమావేశం నిర్వహి స్తుందని తెలిపారు. రాష్ట్ర ప్రధాన కార్యదర్శి దామోదరరావు, మహిళా చైర్‌పర్సన్ లక్ష్మి, అసోసియేట్ చైర్ పర్సన్ శివకుమారి, ప్రధాన కార్యదర్శి విజయలక్ష్మి, కోశాధికారి పావని పాల్గొంటారని పేర్కొన్నారు

CHANGE OF NAME

I Masineni Danwika (old name) D/o Masineni Siva prasad, r/o of 1/40, Obanapalli, RailwayKodur Mandal, Annamaiah Dt, AP. I have been changed my name as Masineni Dhanvika (new name).

ఘనంగా ఎన్‌టిఆర్ వర్ధంతి

ప్రజాశక్తి-మదనపల్లి

టిడిపి వ్యవస్థాపక అధ్యక్షులు నందమూరి తారక రామారావు 28వ వర్ధంతి సందర్భంగా మాజీ ఎమ్మెల్యే, టిడిపి నాయకులు షాజహాన్‌బాషా ఆదేశాల మేరకు స్థానిక టిడిపి కార్యాలయంలో నాయకులు, కార్యకర్తలతో కలిసి ఎన్‌టిఆర్ చిత్ర పటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. కార్యక్రమంలో నాయకులు కట్టా దొరస్వామి నాయుడు, బాలుస్వామి, నవీన్‌చౌదరి, గంగారపు గౌతమ్‌రెడ్డి, నాగూర్ వలి, రఘుపతి నాయుడు, గిరీష్, సంగంహరి, హసీనా, కృష్ణప్ప ,జయ పాల్గొన్నారు. **బి.కొత్తకోట :** తంబళ్లపల్లె నియోజకవర్గ టిడిపి ఇంచార్జి, మాజీ శాసనసభ్యులు శంకర్ యాదవ్ ఆదేశాలు మేరకు ఎన్‌టిఆర్ వర్ధంతిని స్థానిక జ్యోతి బస్టాండ్‌లో ఘనంగా జరుపుకున్నారు. ఎన్‌టిఆర్ చిత్రపటానికి పూల మాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా పలువురు నాయకులు మాట్లాడుతూ తెలుగువారి ఆత్మగౌరవాన్ని ప్రపంచానికి చాటి చెప్పిన మహోన్నత వ్యక్తి ఎన్‌టిఆర్ అని కొనియాడారు. కార్యక్రమంలో మండల సీనియర్ నాయకులు కుడుము శ్రీనివాసులు, బంగారు వెంకట రమణ, కనకంటి ప్రసాద్, ఎం.డి.మస్తాన్, రియాజ్‌అలిఖాన్, దేరంగుల నారాయణ, సమీవుల్లా, దేవరిటి కుమార్, రాజాచాకన, సురేంద్ర, బండి రమణ, సుబ్బిరెడ్డి,కొత్తపల్లి శ్రీనివాసులు పాల్గొన్నారు. **పెద్దమండ్యం :** నందమూరి తారక రామారావు 28 వర్ధంతి సందర్భంగా పెద్దమండ్యం బస్టాండు కూడలిలో మండల కన్వీనర్ జిట్టా వెంకటరమణ ఆధ్వర్యంలో ఘనంగా నివాళులు అర్పించారు. పిహెచ్‌సిలో రోగులకు పండ్లు పంపిణి చేసారు. కార్యక్రమంలో టిడిపి మండలాధ్యక్షులు వెంకటరమణ ఉపాధ్యక్షులు నారా శ్రీనివాసులు, తెలుగు యుత అధ్యక్షులు గంగాధర్, రైతు సంగం అధ్యక్షులు తుమ్మల మహేష్, ఐటిడిపి అధ్యక్షులు రెడ్డి శేఖర్ యాదవ్, ప్రచార కార్యదర్శి

మదనపల్లి : ఎన్‌టిఆర్ చిప్రపటానికి నివాళి అర్పిస్తున్న టిడిపి నాయకులు



లక్కిరెడ్డిపల్లి: ఎన్‌టిఆర్ చిత్రపటానికి నివాళి అర్పిస్తున్న రమేష్‌కుమార్‌రెడ్డి

సాంబ, యూనిట్ ఇంచార్జ్ ప్రదీప్, గ్రామ అధ్యక్షులు చిన్ని రెడ్డి బాషా, పెద్దన్న భరత్ రఫీ ఆసిమ్ సార్, లక్ష్మీనారాయణ, చలపతి, తిమయ్య పాల్గొన్నారు. **లక్కిరెడ్డిపల్లి :** ఎన్‌టిఆర్ వవర్ధంతిని నియోజకవర్గ టిడిపి ఇన్‌ఛార్జి ఆర్.రమేష్ కుమార్‌రెడ్డి ఆయన స్వగృహంలో ఎన్‌టిఆర్ చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎన్‌టిఆర్ ఆత్మగౌరవం అనే నినాదంతో ముందుకు నడిచిన నాయకుడని తెలుగువారి గుండెల్లో ఎప్పటికీ పదిలంగా ఉంటారని అన్నారు. సంక్షేమ పథకాల సారథి అని కొని యాడారు. కార్యక్రమంలో సర్పంచ్ చెంద్రాయుడు, రాజంపేట పార్లమెంట్ డాక్టర్ సెల్ ప్రధాన కార్య దర్శి షఫీ, నాయక్ మన్సూర్, గౌస్‌పీర్ పాల్గొన్నారు. **తంబళ్లపల్లె:** మండల కేంద్రంలో టిడిపి నాయకులు ఎన్‌టిఆర్ అభిమానులు, జనసేన నాయకులు ఎన్‌టిఆర్ వర్ధంతి కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. మండల టిడిపి అధ్యక్షులు రెడ్డప్పరెడ్డి ఆధ్వర్యంలో హరిత సెంటర్‌లో ఎన్‌టిఆర్ చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. వైద్య విధాన పరిషత్ ప్రభుత్వ ఆస్పత్రిలో రోగులకు పాలు, పండ్లు బ్రెడ్లు పంపిణీ చేశారు. కార్యక్రమంలో టిడిపి నాయకులు రామచంద్ర, కృష్ణమూర్తి, సోమశేఖర్, నరసింహులు, జనసేన నాయకులు మురళీకృష్ణ, నరేంద్రరెడ్డి, కిషోర్ పాల్గొన్నారు. **కలికిరి:** స్థానిక మండల కేంద్రంలోని నాలుగు రోడ్లు కూడలిలో టిడిపి నాయకులు ఎన్‌టిఆర్ చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా నివాళి అర్పించారు. 1982లో తెలుగుదేశం పార్టీని స్థాపించి పేద ప్రజల గుండెల్లో నిలిచిన ఏకైక నాయకుడు ఎన్‌టిఆర్ అని కొనియాడారు. కార్యక్రమంలో రాజంపేట పార్లమెంట్ బిసి ఉపాధ్యక్షులు వాసునురి చంద్రశేఖర్, మండల అధ్యక్షులు నిజాముద్దీన్, రాజంపేట పార్లమెంట్ కురుబ అధ్యక్షుడు జనార్ధన్ గౌడ్, టైలర్ జ్ఞాన, అగస్తీశ్వర, రవియాదవ్, అధిక సంఖ్యలో నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

గ్రామాలే దేశానికి పట్టుగొమ్మలు : ఎంపిడిఒ

ప్రజాశక్తి-వీరబల్లి

గ్రామ పంచాయతీలో ప్రణాళికాబద్ధమైన కార్యాచరణతోనే అభివృద్ధి సాధ్యమవుతుందని ఎంపిడిఒ మల్లీశ్వరి పేర్కొన్నారు. వీరబల్లి మండల పరిషత్ కార్యాలయంలో గురువారం గ్రామ పంచాయితీ అభివృద్ధి ప్రణాళికలు 2024-2025కు సంబంధించిన పంచాయతీ సెక్రటరీలకు, ఇంజినీరింగ్ అసిస్టెంట్లకు శిక్షణా కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఎంపిడిఒ మల్లీశ్వరి పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామపంచాయతీ సాధారణ నిధులను 15 ఫైనాన్స్ కమిషన్ నిధులను ఏ ప్రాతిపదికన ఖర్చు పెట్టాలనే విషయాల గురించి కూలనుకుశంగా చర్చించినట్లు తెలిపారు. గ్రామపంచాయతీ సాధారణ నిధుల నుండి 30 శాతంజీతభత్యాలకు, 15 శాతం పారిశుద్ధ్యం, 15శాతం వీధిదీపాల మరమ్మతులకు, 15శాతం మంచినీటి సరఫరాకు, 10శాతం రోడ్డు మరమ్మత్తులకు, 10శాతం ఇతర సంక్షేమలకు, 5శాతం చిల్లర ఖర్చులకు, ఖర్చు పెట్టే విధంగా నివేదిక తయారు చేయాలని కార్యదర్శులకు సూచించారు. ప్రజా ప్రతినిధులను భాగస్వాములను చేసి గ్రామ పంచాయతీలకు వస్తున్న నిధులు, గ్రామ పంచాయతీల ఆదాయ వనరులను కలుపుకొని చేపట్టాల్సిన పనులను రూపొందించుకోవాలని తెలిపారు. ఇఒపిఆర్‌డి రామచంద్రారెడ్డి గ్రామపంచాయతీలో సర్పంచ్‌లు, కార్యదర్శులు, డిజిటల్ అసిస్టెంట్లు పాత్రను వివరించారు. అనంతరం వికసిక్ భారత్ సంకల్పయాత్రలో ప్రతిభ కనబరచిన వారికి సర్పంచ్‌లు మెమొంటో అందజేశారు. కార్యక్రమంలో రిసోర్స్ పర్సన్ రామ్మోహన్,

చిన్నమండెం : సమావేశంలో మాట్లాడుతున్న ఎంపిడిఒ దివ్య

వీరబల్లి: సమావేశంలో మాట్లాడుతున్న ఇఒపిఆర్‌డి రామచంద్రారెడ్డి

ఇఒపిఆర్‌డి రామచంద్ర రెడ్డి, సర్పంచ్‌లు, కార్యదర్శులు డిజిటల్ అసిస్టెంట్లు పాల్గొన్నారు. **చిన్నమండెం :** గ్రామాలే దేశానికి పట్టు కొమ్మలని మహాత్మా గాంధీ కలలగన్న స్వరాజ్యం గ్రామ స్వరాజ్యమేని ఎంపిడిఒ దివ్య పేర్కొన్నారు. మండల కేంద్రమైన చిన్నమండెం మండల పరిషత్ కార్యాలయంలో ఎంపిపి సుధామాధురి ఆధ్వర్యంలో గ్రామ పంచాయతీ సుపరిపాలన, గ్రామ ప్రణాళిక అభివృద్ధి, గ్రామ సచివాలయ నిధులు, ప్రణాళిక విధానాలపై గ్రామ సర్పంచులు, ఎంపిటిసిలు, పంచాయతీ కార్యదర్శులు, సచివాలయం సిబ్బంది శిక్షణా తరగతులు నిర్వహించారు. కార్యక్రమంలో ఎంపిడిఒ కార్యాలయ ఎఒ వెంకట సుబ్బయ్య , ఇఒపిఆర్‌డి పవన్‌కుమార్ పాల్గొన్నారు. **తంబళ్లపల్లి:** గ్రామ పంచాయతీల అభివృద్ధికి ప్రజాప్రతినిధులు,అధికారులు సమిష్టిగా కృషి చేయాలని మండల అభివృద్ధి కమిటీ చైర్మన్ నారాయణరెడ్డి కోరారు. ఎంపిడిఒ కార్యాలయంలో 2024-25 సంవత్సరం గ్రామపంచాయతీల అభివృద్ధి ప్రణాళికపై అవగాహన సదస్సు జరిగింది. అభివృద్ధి ప్రణాళికలో తీసుకోవాల్సిన అంశాల గురించి ఎంపిడిఒ కార్యాలయ ఎఒ ఆనంద్ కుమార్, పంచాయతీ కార్యదర్శి రాజశేఖర్ నాయక్‌లు వివరించారు. జనరల్ బడ్జెట్ 15 ఫైనాన్స్ నిధుల ఖర్చు ఆదాయ వనరులు పంచాయితీ పరిధిలో ప్రభుత్వాలు అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు తదితర అంశాలను అన్నింటిని పరిగణలోకి తీసుకొని ప్రణాళిక రూపొందించాలన్నారు. కార్యక్రమంలో సర్పంచ్‌ల సంఘం అధ్య క్షులు సుధాకర్‌రెడ్డి, సర్పంచ్‌లు పంచాయతీ కార్యదర్శులు, డిజిటల్ అసిస్టెంట్‌లు ఐసిడిఎస్ సూపర్వైజర్‌లు పాల్గొన్నారు.

ఆకట్టుకున్న సురభి నాటక ప్రదర్శనలు

ప్రజాశక్తి-పులివెందుల టౌన్

నాటక ప్రదర్శనలో సురభి కళాకారులు

పట్టణంలోని రాణితోపులో సంక్రాంతి పండుగ సందర్భంగా ఏర్పాట చేసిన సురభి నాటక ప్రదర్శనలు ఆరు రోజుల పాటు ఘనంగా నిర్వహించారు. ఈ నాటక ప్రదర్శనలు పుర ప్రజలను ఎంతగానో ఆకట్టుకుంటున్నాయి. గురువారం వినాయక నాట్యమండలి నిర్వాహకులు వేణు గోపాల రావు ఆధ్వర్యంలో శ్రీనివాస కల్యాణం నాట్య ప్రదర్శనను జనాలు అశేషంగా తరలివెళ్లి వీక్షించారు. శ్రీనివాస కల్యాణం నాటక ప్రదర్శన ప్రేక్షకులను మంత్రముగ్ధులను చేసింది. నాటక ప్రారంభం నుంచి చివరి వరకు ప్రేక్షకులను కట్టి పడేసింది. ఈ సందర్భంగా మున్సిపల్ కమి షనర్ మాట్లాడుత సురభి నాటక ప్రదర్శన విజయవంతం కావడానికి సహకరించిన ప్రతి ఒక్కరికీ ధన్యవాదాలు తెలిపారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ వరప్రసాద్, మున్సిపల్ ఇన్‌ఛార్జి వై.ఎస్.మనోహర్‌రెడ్డి, సివిల్ సప్లై డైరెక్టర్ గంగాధర్‌రెడ్డి, కో-ఆప్షన్ సభ్యులు చంద్రమౌళి, కౌన్సిలర్ కిషోర్, డేనియల్ పాల్గొన్నారు.

రోడ్డు నిర్మాణానికి అనుమతి

ప్రజాశక్తి వార్తకు స్పందన

ఎర్రగుంట్ల : పట్టణంలోని హచ్ టవర్ వీధిలోని ప్రధాన రహదారి ఎన్నో ఏళ్లుగా అభివృద్ధికి నోచుకోక గుంతలతో అధ్వానంగా ఉండేది. దీనిపై 'ప్రజాశక్తి' దిన పత్రికలో 'సమస్యలు ఎప్పటికి తీరేనో' అనే శీర్షికన కథనాలు రావడంతో అధికారులు స్పందించారు. నూతన రోడ్డు నిర్మాణానికి ఉన్నతాధికారులకు నివేదికలు పంపారు. గురువారం నూతన రోడ్డు నిర్మాణానికి సంబంధించి ఉన్నతాధికారుల నుండి అనుమతులు అందాయని మున్సిపల్ కమిషనర్ పగడాల జగన్నాథ్ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 15వ ఆర్థిక సంఘం నిధుల నుండి హచ్ టవర్ వీధిలో రూ.22.30లక్షలతో 250 మీటర్ల మేర సీసీ రోడ్డు, రూ.13.31 లక్షలతో 150 మీటర్ల మేర డ్రైన్ నిర్మాణానికి అనుమతులు అందినట్లు తెలిపారు. పది రోజుల్లో టెండర్లు పూర్తి చేసి పనులు ప్రారంభిస్తామన్నారు. త్వరితగతిన నిర్మాణం పూర్తయ్యేలా చర్యలు తీసుకుంటామని కమిషనర్ తెలిపారు. ఎట్టకేలకు రోడ్డు నిర్మాణానికి అనుమతులు రావడంతో ఆ ప్రాంతవాసులు మున్సిపల్ కమిషనర్ జగన్నాథ్‌కు కృతజ్ఞతలు తెలిపారు.

యోగాతో సంపూర్ణ ఆరోగ్యం

మైదుకూరు : యోగాతో సంపూర్ణ ఆరోగ్యం లభిస్తుందని ప్రముఖ యోగా ఆచార్యులు డాక్టర్ కృష్ణారెడ్డి తెలిపారు. జాతీయ యువజన వారోత్సవాల్లో భాగంగా గురువారం నంద్యాల రోడ్డులోని విఆర్ జూనియర్ కళాశాలలో నెహ్రూ యువకేంద్రం, అమ్మ సేవా సమితి సంయుక్త ఆధ్వర్యంలో యోగ విద్యపై అవగాహన కల్పించారు. స్వామి వివేకానంద చిత్రపటానికి పూలమాల సమర్పించి యూత్ ఫర్ పీస్ డే కార్యక్రమంలో భాగంగా డాక్టర్ కృష్ణారెడ్డి మాట్లాడుతూ యోగ విద్య సాధన చేయడం వల్ల శారీరక, మానసిక ప్రశాంతత, ఆరోగ్యంతోపాటు ఏకాగ్రత, దీర్ఘకాలిక జబ్బులను కూడా అదుపు చేయవచ్చునని వివరించారు. కళాశాల కరస్పాండెంట్ శీలం వెంకట రాముడు, ప్రిన్సిపల్ బండి తిరుమలేష్, సుశీలమ్మ చారిటబుల్ ట్రస్ట్ నిర్వాహకులు ఇమ్మడిశెట్టి సతీష్‌బాబు, సమరత సేవా ఫౌండేషన్ డివిజన్ ధర్మ ప్రచారఖ్ దేవిశెట్టి సుబ్రమణ్యం, విద్యార్థులు పాల్గొన్నారు.

వేరుశనగ పంట పరిశీలన

ముద్దనూరు : మండలం లోని కొర్రపాడు గ్రామంలో సాగుచేసిన వేరు శనగ పంటను గురువారం ఎఒ వెంకటకృష్ణారెడ్డి పరి శీలిం చారు. ఈ సంద ర్భంగా ఆయన మాట్లా డుతూ వేరుశనగ పంటలో త్రిప్స్, రసం పీల్చు పురుగుల ఉధృతి, ఇనుప ధాతువు లోపం కనిపి స్తోందన్నారు. వీటి నివా రణకు పిప్రో నిల్ 2 ఎంఎల్ మందును 13.0.45 అనే నీటిలో కరిగే ఎరువును 5 గ్రా ములు ఒక లీటరు నీటిలో కలిపి పిచికారీ చేయా లన్నారు. అవసరం మేరకు పురుగు మందులను వాడుకోవాలన్నారు.

విశ్వ నాయకుడు అంబేద్కర్

- ఉప ముఖ్యమంత్రి అంజాద్‌బాషా

ప్రజాశక్తి-కడప

విశ్వ నాయకుడు డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ 125 అడుగుల విగ్రహావిష్కరణ ఆంధ్ర రాష్ట్ర చరిత్రలో సువర్ణ అక్షరాలతో లిఖించదగ్గ రోజని ఉప ముఖ్యమంత్రి అంజాద్‌బాషా అన్నారు. ఈ నెల 19వ తేదీన 125 అడుగుల ఎత్తు అంబేద్కర్ విగ్రహాన్ని ముఖ్యమంత్రి విజయవాడలో ఆవిష్కరించనున్న సందర్భంగా బుధవారం స్థానిక ఆర్టీసీ బస్టాండు సమీపంలోని అంబేద్కర్ సర్కిల్ నుండి ర్యాలీని జెండా ఊపి ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ అంబేద్కర్ అంటే ఒక వర్గం నీకే సంబంధించిన నాయకుడు కాదని భారత జాతి గర్వించదగ్గ విశ్వ నాయకుడని పేర్కొన్నారు. కార్యక్రమంలో జెసి జి.గణేష్ కుమార్, నగర డిప్యూటీ మేయర్ నిత్యానందరెడ్డి, రాష్ట్ర సోషల్ వెల్ఫేర్ బోర్డు చైర్మన్ సునీల్ కుమార్, సాంఘిక సంక్షేమ శాఖ జెడి సరస్వతి, ఎస్సీ కార్పొరేషన్ ఇడి వెంకటసుబ్బయ్య, మార్కెట్ యార్డ్ వైస్‌చైర్మన్ ఇబ్రహీమ్ మియా, కార్పొరేటర్లు పాల్గొన్నారు.

క్రీడాకారులను పరిచయం చేసుకుంటున్న ఎంఇఒ త్యాగరాజు

కబడ్డీ పోటీల్లో తంబళ్లపల్లి జట్టు విజయం

ప్రజాశక్తి-తంబళ్లపల్లె

ఆడుదాం ఆంధ్ర ఆటల పోటీలలో గురువారం కబడ్డీ పోటీలలో తంబళ్లపల్లె జట్టు విజయం సాధించినట్లు ఎంఇఒ త్యాగరాజు తెలిపారు. స్థానిక ఉన్నత పాఠశాల మైదానంలో గురువారం మండల స్థాయి కబడ్డీ పోటీలు జరిగాయి. ఈ పోటీలలో 12 జట్లు పాల్గొనగా ఫైనల్‌లో తంబళ్లపల్లి జట్టు విజయం సాధించింది. ఈసందర్భంగా ఎంఇఒ మాట్లాడుతూ విద్యార్థులు చదువుతో పాటు క్రీడలపై మక్కువ పెంచుకోవాలన్నారు. క్రీడలతో శారీరక దారుఢ్యంతో పాటు మానసిక ఉల్లాసం కలుగుతుందని అన్నారు. కార్యక్రమంలో పిఇటిలు చలపతిరెడ్డి, దేశముఖ్, లత పాల్గొన్నారు.

ప్రభుత్వ పథకాలను సద్వినియోగం చేసుకోండి

ప్రజాశక్తి-కలికిరి

అర్హులైన ప్రతి ఒక్కరూ కేంద్ర పథకాలను సద్వినియోగం చేసుకోవాలని ఎంపిడిఒ గంగయ్య తెలిపారు. గురువారం గుట్టపాలెం స్కూల్‌లో వికసిత్ భారత్ సంకల్పయాత్ర కార్యక్రమం సర్పంచ్ వెంకటరెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా కార్యక్రమంలో సెంట్రల్ టీం సిబ్బంది కో-ఆర్డినేటర్స్ పాల్గొని గ్రామపంచాయతీలోని ప్రజలకు పథకాలపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా రైతులకు, ప్రజలకు కేంద్ర ప్రభుత్వం కల్పిస్తున్న సంక్షేమ కార్యక్రమంపై అవగాహన కల్పించి, అర్హులైన వారు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. కార్యక్రమంలో ఎంపిటిసి బి.శ్రీకాంత్, కో-ఆర్డినేటర్ రమణ, ప్రిన్సిపల్, ఎంఇఒ, ఎఒ, ఎపిఒ, గ్రామపంచాయతీ కార్యదర్శులు హాజరయ్యారు. **కలకడ:** మండల కేంద్రమైన కలకడ బాలయ్యగారిపల్లి సచివాలయాలలో భారత్ సంకల్ప యాత్రను అంగరంగ వైభవంగా నిర్వహించినట్లు ఎంపిడిఒ పరమేశ్వర్ రెడ్డి తెలిపారు. స్థానిక వైసిపి కార్యకర్తలు అభిమానులు జెండాను ఊపి కార్యక్రమాన్ని ప్రారంభించారు. సర్పంచ్ విశ్వనాథ కేంద్ర ప్రభుత్వ పథకాలపై ప్రజలకు అవగాహన కల్పించి వారి అభిప్రాయాలు తెలుసుకున్నారు. కార్యక్రమంలో సర్పంచ్‌లు ప్యారిజాన్, విశ్వనాథం నాయుడు, ఎంపిటిసిలు, ముబారక్ బాషా, షేక్ నూర్‌బీ, సుజాత , మండల కన్వీనర్ శ్రీ కమలాకర్ రెడ్డి , సొసైటీ చైర్మన్ శ్రీ వెంకటరమణారెడ్డి కో - ఆప్షన్ ఆప్షన్ మెంబర్ ఇనాయుత్లా, వైసిపి నాయకులు పాల్గొన్నారు.

స్వేచ్ఛగా వ్యాపారాలు చేసుకునేలా ఉండాలి

ప్రజాశక్తి - ప్రొద్దుటూరు

ప్రొద్దుటూరులో స్వేచ్ఛగా వ్యాపారాలు చేసుకునేలా పోలీస్ అధికారుల చర్యలు ఉండాలని ఎమ్మెల్యే రాచమల్లు ప్రసాదరెడ్డి కోరారు. వారం రోజుల నుండి పోలీసులు బంగారు అంగళ్ల సము దాయంలో పలువురిపై తనిఖీలు చేసి వారి వద్ద నుండి రూ.లక్షల్లో నగదును స్వాధీనం చేసుకుంటున్నారు. ఈ విధానంతో వ్యాపారులు పలు ఇక్కట్లకు గురవుతున్న నేపథ్యంలో గురువారం పోలీస్ అధికా రులు, వ్యాపారస్తులతో ఎమ్మెల్యే సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వ్యాపారులు, సమాన్యుల పక్షాన అధికారులకు చేతులు జోడించి విన్నవించుకుంటున్నానని తెలిపారు. పోలీస్ అధికారుల దినచర్యల్లో భాగంగా వారి చర్యలు జనజీవనం స్థంభించేలా ఉందన్నారు. అంగళ్లలోకి దూరి పోలీసులు నగదును స్వాధీనం చేసుకునే పరిస్థితి తగదన్నారు. ఎన్నికల చట్టం మేరకు అధికారులు విధులు నిర్వహించాలని కోరారు. ఎన్నికల నోటిఫికేషన్ రాకముందే అత్యుత్సాహం కూడదన్నారు. వ్యాపారులకు సంఘీభావంగా వారి కష్టాల్లో చివరిదాకా ఉంటానని రాచమల్లు అన్నారు. కార్యక్రమంలో వన్‌టౌన్, టూటౌన్, త్రీటౌన్ సిఐలు, బంగారు వ్యాపార సంఘాల నాయకులు, ప్రతినిధులు పాల్గొన్నారు.

లబ్ధిదారుల వివరాలు తెలపాలని వినతి

ప్రజాశక్తి - వేంపల్లె

లబ్ధిదారులకు పంపిణీ చేసిన అసైన్డ్ భూముల వివరాలను తెలపాలని టిడిపి మండల కన్వీనర్ రామమునిరెడ్డి కోరారు. ఆ మేరకు గురువారం రెవెన్యూ కార్యాలయంలో తహశీల్దార్ చంద్రశేఖర్‌రెడ్డికి టిడిపి నాయకులతో కలిసి ఆయన వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సమాచార చట్టం కింద డికెటి పట్టాలు ఇచ్చిన లబ్ధిదారుల వివరాలు, రోడ్డు విస్తరణకు చెందిన పరిహారాలు, మదీనాపురం కాలనీకి చెందిన భూమి వివరాలు ఇవ్వాలని కోరామన్నారు. రోడ్డు విస్తరణ పనుల పరిహారంలో అవినీతి జరిగినట్లు ఆరోపించారు. వినతి పత్రం సమర్పించిన వారిలో టిడిపి నాయకులు నిమ్మకాయల మహమ్మద్ దర్బార్, మాజీ దేవస్థానం చైర్మన్ జయచంద్రారెడ్డి, మైనార్టీ మండల కన్వీనర్ తెలంగాణ వలి, మహమ్మద్ ఇనాయతుల్లా, డక్కా రమేష్, జబిబుల్లా, మల్లంగి పాపిరెడ్డి, పాములూరు చంటి, అబ్దుల్, షేక్ పీరా సాహెబ్‌తోపాటు టిడిపి నాయకులు పాల్గొన్నారు.

ఫిబ్రవరి 10 నుంచి దేవునికడప బ్రహ్మోత్సవాలు

ప్రజాశక్తి - కడప అర్బన్

దేవునికడప శ్రీ లక్ష్మీ వేంకటేశ్వరస్వామి బ్రహ్మోత్సవాలు ఫిబ్రవరి 10 నుంచి 18 వరకు నిర్వహించనున్నారు. 9వ తేదీ సాయంత్రం 6 నుంచి 8 వరకు అంకురార్పణతో బ్రహ్మోత్సవాలు ప్రారంభమవుతాయి. 15 ఉదయం 10గంటలకు స్వామి వారి కళ్యాణోత్సవం ఉంటుంది. 16న మధ్యాహ్నం రథోత్సవం అంగరంగ వైభవంగా నిర్వహిస్తారు. 18న ధ్వజావరోహణం ఉంటుంది. 19న పుష్పయాగంతో బ్రహ్మోత్సవాలు ముగుస్తాయి.

మధ్యంతర భృతి ప్రకటించండి

కడప అర్బన్ : ప్రభుత్వ ఉద్యోగ, ఉపాధ్యాయులకు 12వ పిఆర్‌సికి సంబంధించిన మధ్యంతర భృతి ప్రకటించాలని రాష్ట్రోపాధ్యాయ సంఘం రాష్ట్ర మాజీ ప్రధాన కార్యదర్శి మల్లు రఘునాథరెడ్డి డిమాండ్ చేశారు. గురువారం నగరంలోని వివిఆర్ ఎస్‌టియు భవన్‌లో జిల్లా ముఖ్య నాయకుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 12వ పిఆర్‌సి కమిటీని నియమించి 6 నెలలు దాటినా ఇంత వరకు కార్యకలాపాలు మొదలు పెట్టలేదని చెప్పారు. పిఆర్‌సి కమిషన్‌కు సిబ్బందిని నియమించలేదని తెలిపారు. ఈవిధమైన చర్యలు ఆందోళన కలిగిస్తున్నాయని పేర్కొన్నారు. కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు ఇలియాస్ బాష, రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షులు వై.సుబ్రమణ్యం రాజు, బాలగంగిరెడ్డి, గురుకుమార్, ఆదినారాయణరెడ్డి, రవిశంకర్‌రెడ్డి పాల్గొన్నారు.

క్రైం కార్నర్

నాటుసారా స్వాధీనం

నిమ్మనపల్లి : నాటుసారా విక్రయిస్తున్న ఓ మహిళను అరెస్టు చేసినట్లు ఎఎస్‌ఐ ఎస్‌ఎ.జిలానిబాషా తెలిపారు. ఎఎస్‌ఐ తెలిపిన వివరాల మేరకు.. మండల పరిధిలోని బండ్లపై కి చెందిన మహిళ గుండుగాళ్ల గంగాదేవి నాటు సారాను తీసుకువచ్చి విక్రయిస్తున్నట్లు పోలీసులకు సమాచారం అందిందన్నారు. ఆ మేరకు గురువారం మహిళ నాటు సారాను విక్రయిస్తుండగా దాడి చేసి ఆమెను అదుపులోకి తీసుకొని 12 లీటర్ల నాటుసారాను స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు. మండలంలో నాటుసార తయారీ, రవాణా, విక్రయాలకు పాల్పడే వారి పై కఠిన చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు.

మహిళ అరెస్టును చూపుతున్న పోలీసులు